మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే గాంధీ

మంత్రి పొంగులేటిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బుధవారం ఆయన నివాసంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రితో చర్చించారు.

– మియాపూర్, జూలై 17

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

● రెండు బైక్‌లు స్వాధీనం

అల్లాపూర్, జూలై 17: ఈజీ మనీకి అలవాటు పడి బైక్‌లు అపహరిస్తున్న వ్యక్తిని బుధవారం అల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాపూర్‌కు చెందిన సయ్యద్ జావెద్(57) వృత్తి రీత్యా లారీ డ్రైవర్. అల్లాపూర్, బోరబండ ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ఇండ్ల ముందు పార్కు చేసిన ద్విచక్రవాహనాలను అపహరిస్తున్నాడు. దొంగిలించిన మోటర్ సైకిళ్లను మంచి ధరకు విక్రయించి జల్సాగా తిరుగుతూ ఈజీ మనీకి అలవాటు పడ్డాడు. ఇటీవల చోరీకి గురైన హీరో హోండా ప్యాషన్ ప్రో బైక్ పోయిందని ఓ వ్యక్తి అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో మళ్లీ అదే ప్రాంతంలో చోరీకి వచ్చిన జావెద్ అనుమానస్పదంగా తిరగడాన్ని గమనించిన పోలీసులు అతడిని పట్టుకుని విచారించగా ద్విచక్రవాహనాలు అపహరించినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద రెండు బైక్‌లు స్వాధీనం చేసుకుని అతడిని రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా ద్విచక్ర వాహనాలను అపహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు.

బోనాల పండుగను వైభవంగా జరుపుకోవాలి

● ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 17 : తెలంగాణ సంస్కృతి సంప్రదాయలను ప్రతిబింబించే బోనాల పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. బుధవారం కూకట్‌పల్లిలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే కృష్ణారావు పలు ఆలయాలకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని మతాలకు ప్రాధాన్యతనిస్తూ పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆషాఢమాస బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం కోసం ప్రభుత్వం అమ్మవారి ఆలయాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈవో ఆంజనేయులు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్ రెడ్డి, ముద్దం నర్సింహాయాదవ్, పండాల సతీష్‌గౌడ్, మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీషాబాబురావు, సబీహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఆలయ కమిటీల సభ్యులకు చెక్కులను అందజేస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు

పేదలకు వరం.. సీఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే కృష్ణారావు

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 53 మందికి సీఎంఆర్ ఎఫ్ నుంచి మంజూరైన రూ.17,69,500 చెక్కులను ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో ప్రైవేటు దవాఖానలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తున్నదన్నారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి

శుభోదయ కాలనీవాసులతో మాట్లాడుతున్న అల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

మియాపూర్, జూలై 17 : అల్విన్ కాలనీ డివిజిన్ పరిధిలోని శుభోదయ కాలనీలో బుధవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ పర్యటించారు. ట్రాఫిక్ మళ్లింపుతో కాలనీలో తీవ్ర సమస్య నెలకొన్నదని కాలనీ వాసులు కార్పొరేటర్‌కు విన్నవించారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ ఉషామూళ్లపూడి నుంచి గుట్ట పైప్‌లైన్ రోడ్డుకు వెళ్లే వాహనాల నియంత్రణకు గోవింద్ హోటల్ చౌరస్తాలో సిగ్నల్ ఏర్పాటు చేయిస్తానన్నారు. ట్రాఫిక్ అధికారులతో సమస్యను చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోశెట్టి, అల్లూరయ్య, సరవయ్య, శర్మ, రత్నం, డాక్టర్ సునీల్, సుందరి, శ్యామల పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్‌గా నియమితులైన శారదాగౌడ్, ఎంబీసీ చైర్మన్ జైపాల్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గణేశ్ మండప నిర్మాణానికి శంకుస్థాపన

మల్కాజిగిరి, జూలై 17: చిట్టమ్మనగర్‌లో గణేశ్ మండపం నిర్మాణ పనులకు వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అనిల్‌కిశోర్, సుదర్శన్,బుద్ధారెడ్డి, విజయశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి పూజలు

● పలు ఆలయాల్లో భక్తుల సందడి

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 17 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో తొలిఏకాదశి పండుగను బుధవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆషాఢమాసంలో తొలి ఏకాదశి సందర్భంగా ఆల యాల్లో పూజలు చేశారు. విష్ణు మూర్తి పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్లిన సంద ర్భాన్ని తొలిఏకాదశిగా పరిగణిస్తూ పూజలు, జాగారాలు చేయడం ఆనవాయితీ. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, బాలాజీనగర్ డివిజన్ల పరిధిలోని ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. కూకట్‌పల్లి రామాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు బాగా కురువాలని, ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి, ముద్దం నర్సింహాయాదవ్, మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీషాబాబురావు, పండాల సతీష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, బాబురావు, రంగారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంజనేయనగర్‌లో..

బాలాజీనగర్ డివిజన్ అంజనేయనగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, జనతానగర్ పాండురంగస్వామి ఆలయాల్లో కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యుడు పాండుగౌడ్, కాలనీ అధ్యక్షుడు మున్నా, ఉమాకాంత్, విఠల్, రాము, మురళీ, ఉదయ్‌గౌడ్, భాస్కర్, సుశీల్, వరుణ్ పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో..

దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తొలిఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు సమీప ఆలయా ల్లో ప్రత్యేక పూజలు చేశారు.నిజాంపేట్ విలేజ్‌లోని సీతారామచంద్రస్వామి ఆలయాన్ని మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, తనయుడు అభిషేక్‌రెడ్డి సందర్శించారు. తొలిఏకాదశి పూజల్లో పాల్గొన్నారు.

–నిజాంపేట్ కార్పొరేషన్ శ్రీనివాస్‌నగర్‌లోని అభయాంజనేయస్వామి ఆలయం వద్ద డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, ఆయన సతీమణి, కార్పొరేటర్ ప్రణయతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

జగద్గిరిగుట్టలో..

జగద్గిరిగుట్ట : తొలి ఏకాదశి సందర్భంగా రంగారెడ్డినగర్, జగద్గిరిగుట్ట డివిజన్లలోని ఆలయాల్లో ప్రజలు పూజలు నిర్వహించారు.

కూకట్‌పల్లి రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు

కేపీహెచ్‌బీ కాలనీ: ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ శిరీషాబాబురావు దంపతులు

నిజాంపేట్ విలేజ్ సీతారామచంద్రస్వామి ఆలయంలో తనయుడు అభిషేక్‌రెడ్డితో కలిసి పూజలు చేస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

పూజల్లో పాల్గొన్న నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, ఆయన సతీమణి, కార్పొరేటర్ ప్రణయ

సీఎంఆర్ఎఫ్ నిధులతో కార్పొరేట్ వైద్యం

● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

దుండిగల్, జూలై 17 : సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గాజుల రామారం డివిజన్, శ్రీరామ్‌నగర్‌కు చెం దిన ఆశ యాలిగర్‌కు మెదడులో రక్తం గడ్డకట్టడంతో శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు సూచించారు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆమె భర్త అశోక్ యాలిగర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్‌ను ఆశ్రయించారు. స్పందించిన శ్రీశైలంగౌడ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విషయం తెలుపడంతో ఆయన సీఎంఆర్ ఎఫ్ నుంచి బాధితురాలికి రూ. 2.50 లక్షలు మంజూరు చేయించారు. ఓల్‌ఓసీ పత్రాన్ని బుధవారం శ్రీశైలంగౌడ్ బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఆశ యాలిగర్ కుటుంబసభ్యులకు ఎల్‌ఓసీ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

శ్రీరామ్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

దుండిగల్, జూలై 17 : సూరారం డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో మెరుగైన వసతులను కల్పించి, సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. డివిజన్ పరిధిలోని సూరారం శ్రీరామ్‌నగర్‌లో రూ. 9 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సురేశ్‌బాబు, చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి..

సూరారం డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో అనుమతి లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై టౌన్‌ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సత్యనారాయణ కోరారు. ఒక్క శ్రీరాం నగర్‌కాలనీలోనే పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు, కింది స్థాయి సిబ్బంది అమ్యామ్యాలకు అలవాటు పడి ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారని ఆయన ఆరోపించారు. అక్రమ నిర్మాణాలపై సర్కిల్ డీసీ, టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

శ్రీరామ్‌నగర్‌లో నీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

కేదారీనాథ్ ఆలయ నిర్మాణం సంతోషకరం

ఎల్లంపేటలో కేదారినాథ్ ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహాయాదవ్, తదితరులు

బాలానగర్, జూలై 17 : మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఎల్లంపేట గ్రామంలో దేవభూమి ఉత్తరాఖండ్ సేవా సంస్థాన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో కేదారీనాథ్ ఆలయ నిర్మాణం చేపట్టనున్నారు. బుధవారం ఆలయ నిర్మాణా నికి జరిగిన భూమి పూజలో కార్పొరేటర్ నరిహయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాఖండ్‌లో ప్రసిద్ధ కేదారీనాథ్ ఆలయం మాదిరిగా తెలంగాణలోనూ ఆలయ నిర్మాణం చేపట్టడం సంతోషకమన్నారు.

కార్యక్రమంలో జైపాల్ సింగ్, సుందర్ అగర్వాల్, బల్వీర్‌సింగ్, సోను, శ్రీమాన్, తదితరులు పాల్గొన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 17: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్, ఎంబీఏ ఈవినింగ్, ఎంబీఏ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. www.osmania.ac.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

రీవాల్యూయేషన్‌కు దరఖాస్తుల స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ మొదటి, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. ఈ ఫలితాలపై రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, ఈ నెల 23లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 30లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నామినేషన్లు ప్రారంభం



అల్లాపూర్, జూలై17 : అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీవివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి బుధవారం నామినేషన్లు ప్రారంభమయ్యాయి. ఇంటికి ఒక ఓటు చొప్పున 1095 ఓట్లు ఉన్నాయి. ఆరు సంత్సరాల తరువాత ఎన్నికలు జరుగుతుండడంతో కార్పొరేటర్ ఎన్నికలను తలపించేలా ఎన్నికల వాతావరణం వేడెక్కింది. బుధవారం బొల్లు శ్రీనివాస్‌రావు తన మద్దతుదారులతో కలిసి భారీ ర్యాలీతో ఎన్నికల అధికారి సామ కొండల్‌రెడ్డికు నామినేషన్ పత్రాలను అందజేశారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 17 : కూకట్‌పల్లిలో బుధవారం మొహర్రం వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని మూసాపేట టి.అంజయ్య నగర్‌లో ప్రతిష్ఠించిన పీర్లను మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు దర్శించారు. అనంతరం జరిగిన వేడుకలను తిలకించారు. అన్ని మతాల పండుగలను ప్రజలంతా కలిసిమెలసి జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, సప్పిడి శ్రీనివాస్, భాస్కర్‌రావు, సుశీల్‌కుమార్, నర్సింగ రావు, శ్రీశైలంగౌడ్, సుందర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చున్నుపాషా ఉన్నారు.

మూసాపేటలో..

మూసాపేట : మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ అని మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు. బుధవారం మూసాపేటలో ముస్లిం సోదరులు నిర్వహించిన మొహర్రం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. హిందూముస్లింలు కలిసి జరుపుకునే పండుగ మొహర్రం అని పేర్కొన్నారు.



మూసాపేట : పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న శ్రావణ్‌కుమార్, తదితరులు

టి.అంజయ్యనగర్‌లో ప్రతిష్ఠించిన పీర్లను సందర్శించిన మాజీ కార్పొరేటర్ బాబురావు

రంగారెడ్డినగర్ పీర్ల ఊరేగింపులో పాల్గొన్న డీసీసీ మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్, తదితర నాయకులు

జగద్గిరిగుట్టలో...

జగద్గిరిగుట్ట : మోహర్రం పండుగ సందర్భంగా పీర్ల ఊరేగింపుతో వీధుల్లో సందడి నెలకొంది. రంగారెడ్డినగర్ డివిజన్ నందానగర్‌లో పీర్ల ఊరేగింపులో డీసీసీ మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్, నిర్వాహకులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. జగద్గిరిగుట్టలో జరిగిన పీర్ల ఊరేగింపులో కార్పొరేటర్ జగన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు, చెరువులను పరిరక్షించాలి

జగద్గిరిగుట్ట, జూలై17 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా కోరల నుంచి కాపాడాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో పలువురు పార్టీ నాయకులు మాట్లాడారు. సూరారం, అంబీర్, గంధం, ఫాక్స్‌పాగర్, పరికి చెరువులు వాటి ఎఫ్‌టీఎల్ ప్రాంతాలు అన్యాక్రాంతం అయ్యాయని పేర్కొన్నారు. జగద్గిరిగుట్ట వేంకటేశ్వర ఆలయ భూములు, సర్వే నంబర్ 348/1, 326, 342, 329, 307, 119 ప్రాంతాల్లో భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాధికారులను కోరారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ రంగనాథ్ కూల్చివేతలకు ఆదేశించిన పరికి చెరువు, మహదేవపురంలోని రెండు నిర్మాణాలతోపాటు ఇతర అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను తక్షణమే అమలు చేయాలన్నారు. సమావేశంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఉమామహేశ్, ఏసురత్నం, సదానంద్, హరినాథ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సీపీఐ నాయకులు

మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం..

కుత్బుల్లాపూర్,జూలై 17 : మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీలోని భవ్యసాయి హైస్కూల్‌లో జరిగిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన వివిధ నాట్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు భాద్యతగా మొక్కలు నాటాలన్నారు. తద్వారా భావి తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు బి.అంజనేయులు, భవ్యసాయి హైస్కూల్ డైరెక్టర్స్ రాజేందర్‌రెడ్డి, ఎం.నర్సింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బహదూర్‌పల్లి భవ్యసాయి హైస్కూల్‌లో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, తదితరులు

PUBLIC NOTICE

The General public is hereby informed that my client M/s. Rama wire industries Rep. by its partner Sri Ratik Agarwal S/o. Sri Rajendra Agarwal has entered into an Agreement of Sale to purchase all that Plot No.A-20 (APIE Code No.1080F) admeasuring 4,427.42 Sq.Yards, along with building constructed thereon situated at Assisted Private Industrial Estate, Balanagar, Medchal-Malkajgiri District, Telangana, bounded by, North: M/s. Veljan Hydrair Pvt. Ltd., South: M/s. Sundershila Pvt. Ltd., East: M/s. AP Pencil Factory, West: Road, from its owners M/s. Tools India Corporation Industries Private Limited, C. Hemalata W/o. Dr. C. Radha Krishna and Sri C. Sridhar S/o Sri Dr. C. Radha.Krishna. If any person(s) have any claim, right, title or interest over the above said property they shall contact the undersigned with all relevant documents within (7) days from the date of this notice or else my client will proceed to complete the registration of sale deed and thereafter any objection or claim whatsoever in nature shall not be entertained and deemed as waived off.

M/s. Shyam Sunder Agarwal & Sukhraj
Advocate
H.No.12-1-274, Asif Nagar,
Kummarwadi, Hyderabad.
Cell No.9177019888

PUBLIC NOTICE

మా కక్షిదారుడైన బుచ్చిరెడ్డిగారి వీరమల్లేశ్వరరెడ్డి, తండ్రి: లేట్ పెద్దవీరారెడ్డి అత్యంత రుణగ్రస్తుడైనందున కోర్టునందు దివాళా పత్రం ఐ.పి.నెం. 1/2024ను ఈ క్రింది వారిపై దాఖలు చేసినాడు. వారు వెన్నపూస లక్ష్మీరెడ్డి, తండ్రి: చెన్నారెడ్డి, వెన్నపూస భార్గవి, భర్త వెన్నపూస లక్ష్మీరెడ్డి, వెన్నపూస రమేష్‌రెడ్డి, తండ్రి: చిన్నచెన్నారెడ్డి, మూకే లక్ష్మీనరసింహారెడ్డి, తండ్రి: మూకే చిన్నసుబ్బారెడ్డి, చంద్రగిరి జయరామిరెడ్డి, తండ్రి: చంద్రగిరి రామలింగారెడ్డి, సంగిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, తండ్రి: సంగిరెడ్డి మల్లారెడ్డి, పొట్టన్నగారి జయరామిరెడ్డి, తండ్రి: పొట్టన్నగారి సత్యనారాయణరెడ్డి, చలిచీమల రమేష్, ఎర్రం శివశంకర్‌రెడ్డి, భత్తినేని ఆంజనేయులు మరియు పక్కూర్తి నాగేశ్వరరావు, తండ్రి: లేట్ పి ముసలి. కావున, ఆయన యొక్క రుణదాతలెవ్వరూ ఆయన ఇంటికి వెళ్లి గొడవ చేయొద్దని మనవి. ఒకవేళ అలా వెళ్లి, గొడవ చేసినయెడల వారిమీద తగు క్రిమినల్ చర్యలు తీసుకొనబడును అని తెలియజేయడమైనది. కావున, గమనించగలరు.

Sd/- K. BRAHMAIAH,
Reg.No. (AP/2526/2013),
KARTHIK POTNURU, Advocates
Flat No. 501, K.V.R. Heights,
Opp. Vijetha Super Market,
Matrusri Nagar, Gate No. 4,
Miyapur, Hyderabad-500 049,
Phone: 9000241303.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client K. Tirupathi Rao S/o. Late K. Ramulu, represented on behalf M/s. S.L. Constructions,Office at Plot No. 194/A, Addagutta housing Society, Pragathi Nagar Road, Opp: JNTU Road, Kukatpally, Hyderabad- 500072, entered into an Agreement of Sale with Smt. Mittapelly Nagamani W/o. M. Srikar, Aged: 47 Years, Occ: House wife, R/o. H.No. 3-4-948/2, Satyanagar, Brakatpura, Hyderabad in respect of open plot bearing No. 416, Category II (MIG) in Survey Nos 20 and 28/1, admeasuring area 258.33 Yards or equivalent to 216 Sq. Mtrs, Situated at Mayuri Nagar, Miyapur Village, Under GHMC, Serilingapally Municipality circle, Serlingampally Mandal, R.R.Dist and bounded by :- North: Plot No. 415, South : Plot No.417, East : Plot No.427, West: 9'-0" Meters wide Road and paid substantial amount to wards part sale consideration to vendor.

If any person/persons are having any right, title, interest and claim whatsoever in and over the aforementioned property and they may contact the under signed with all relevant original documents in support of their claim within (10) days from the date of this publication, failing which our client shall proceed and complete the sale transaction and thereafter no claims shall be entertained.

M/s. K. Ramamurthy, Advocate
H.No. 8-6-641, Plot No. 5/A, Sairam Colony, B.N.Reddy Nagar, Vanasthalipuram HYDERABAD, Mobile: